... Telugu Biweekly in Andhra Desa, The only Telugu News ... H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు — దక్కను

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

[illegible] | [illegible] నామ సంవత్సర [illegible] బుధవారము [illegible] | సంఖ్య [illegible]

నిర[illegible] విధానము

[illegible] అభిప్రాయము

[illegible]

(మొదటి పేజి తరువాయి)

[illegible] మన మితవాదులు బ్రిటిషువారి ఉపాయమును అంగీకరించ [illegible] జాలము.

ఆయుధ శాసనము

స్వపరిపాలన యనుభవించుచు [illegible] బ్రతుకుచున్న ... జాతీయ [illegible] గౌరవపదవులను ... ఆయుధములను బూనుట ... యధికారము. మన సైనికులు ... ప్రతినిధి ... మన దేశ ... సంరక్షణకై ... పురుషుడైనను ఆయుధములను బూన ... వలెనన్నచో ... నిర్ధారణ చేయబడవలెను ... గాంధీ ... విదేశ రాజ్యాంగ వ్యవహారములను, ... సైన్యములను పరిష్కరించుకొను నధికారము లేనంతవరకును మనకు రాజ్యాంగ విధానము ... మాత్రము నామకః ... బడజాలదు

ఆర్థిక విషయము

ఆర్థికవిషయములో ... సంరక్షణమునకు ... బ్రిటిషువారి వాక్కులను సంరక్షించుటకును, హిందూ దేశము ... దేశములతోను మరికొన్ని దేశముల నుండియు ... ఇండియా కార్యదర్శి ప్రతిష్ఠను కాపాడుటకును ఇవి ఏర్పరుప బడినవి. న్యాయముగ ఇట్టి ఋణములను మనము భరించుట ... యభ్యంతరము ... బ్రిటిషువారు మనలను విశ్వసింప జాలరు. ఈ ... ప్రత్యేకవిధి నేర్పరుప ... 120 కోట్ల రూప్యములకు ... ఈ విషయమై గయా కాంగ్రెసున ... ప్రధానమగు తీర్మానము గావింపబడినది. ఈ ఋణము లన్నియు ఇండియా తరపున న్యాయముగ గావింపబడినవా? ... నిష్పక్షికమగు పంచాయతీ ద్వారా వీనిని పరిష్కరింపవలెనని మనము కోరుచున్నాము. భారతదేశము 18 సంవత్సరముల ... దల కోట్ల రూప్యములు ... ఋణపడియున్నది. ... మొత్తముకై ... సంవత్సరమునకు రు 40 కోట్లు ... 56 కోట్లు సైనిక వ్యయము ... కోట్లు ... రు 25 ... 30 కోట్లు మొత్తము 120 కోట్ల రూప్యములు ... ధనమంతయు యూరపియనులచే నిర్వహింపబడు వారి ... బాంకులలో ... ఇది మన ... స్వరాజ్యము ... రిజర్వు బ్యాంకు స్థాపింపబడువరకు ధనమంతయు ... గారి యధీనమందుండవలెను ... చలామణి ... వర్తకము ... నిర్ణయములను ప్రభుత్వమే ... యుండును. ... కమునందే, స్వల్పమౌ హెచ్చుతగ్గులైనను మన దేశమునందలి ... భాగ్యభాగ్యములు మార్పుచెందుచుండును. ... 6 పెన్సుల రేటువల్లనే బొంబాయి ... నష్టము ... ఇందలి రహస్యము మీరెరుంగగలరు. భారతదేశ ఋణములను గూర్చి విచారించుటకు నిష్పక్షపాతమగు ... ఏర్పడవలెనని కాంగ్రెసువారు కోరిరి. ఇర్విన్ ప్రభువుగారి సమక్షమున ... ఈ సమావేశమునందు చర్చింపనెంచనిరి. కాని ... ప్రతినిధిగాను ... మన ప్రతినిధులు ... బ్రిటిషు పక్షముల సభయందలి 490 మంది సభ్యులలో ... ఏదోక ... వ్యాపారము చేయు వాణిజ్యసంస్థల ... యున్నారు ... వారినుండి మనకు న్యాయము లభించునా? మన విషయము ... వారి ... వారి పాలబడవలెనుగదా!

ఉద్యోగములు

... అవకాశము ... విద్యార్థులు ... ఉద్యోగములు ... ఇండియానుండి ... ఉద్యోగములు ... 9 ... 250 మంది ... గవ

... కార్యదర్శులకు మంత్రులకైకూడ మించిన అధికారములు కలవు. ఇంగ్లండులో కూడ స్వపరిపాలనా విధానమును ఇండియాకు ... ఏర్పాటుచేసిన ప్రభుత్వము ... స్వపరిపాలన ... సమర్థులమని తెలియదు కదా! కారణము

కేంద్రకార్యనిర్వాహక వర్గము

కేంద్ర కార్యనిర్వాహక వర్గమునందు బొమ్మలవంటి మంత్రులుండురు. బాధ్యతాయుత ప్రభుత్వలక్షణమే మన శాసనసభవారు కోరినపుడు మంత్రులను తొలగింప నధికారము కలిగియుండుట కాని ఈ విధానము క్రింద అట్టి విశ్వాస రాహిత్య తీర్మానము గావించుటకు సాధ్యముగు ... 400 మంది సభ్యులలో 166 స్వదేశ సంస్థానాధీశులచే నియోగింపబడు సభ్యులు. స్వదేశ సంస్థానాధీశులు బ్రిటిషు చక్రవర్తి యధికారము నంగీకరింప వలసినవారేకాక సార్వభౌముని ప్రతినిధియగు వైస్రాయిగారి యాజ్ఞానువర్తులై యుందురు. కావున అధికారసభ్యులు నామినేటెడు సభ్యులని తీసివేయబడినను వారి స్థానములు 106 రను శాశ్వతముగ ఉండగలరు. అట్టిచో విశ్వాసరాహిత్య తీర్మానమునకై మాడింట రెండువంతులు సభ్యులు సమకూడుట సంభవమా? ... విశ్వాసరాహిత్య మెప్పుడు ప్రతిపాదింప బడవలెనో రాజప్రతినిధి గారిచే నిర్ణయింపబడుటకు ... నిరర్థకము ... సంపూర్ణమగు రాజ్యాంగ విధానము కాంగ్రెసువారి యామోదమును బడయజాలుట అసంభవము. ... బరువులెన్నో బ్రిటిషువారిపుడు గ్రహించినారు ... ప్రారంభమగుచున్నది. కాని ఈ విజయముతో మన ముమ్మరపోరాటము బ్రిటిషువారికి ... బుద్ధిని సంకోచ స్వభావమును విడలేదు. భారతదేశము ... ధీమెల్లుచున్నారేగాని, భారతదేశమును ... ప్రేమించుటలేదు. ఈ విధానమును స్వరాజ్యమునకు ... కాదు. ఇర్విను ప్రభువుగారు ... గమ్యస్థానమును నిర్వచించుకొనుట్లు చేసుకొనుటకును గమ్యస్థానమును గూర్చి ... చేసలేదు. కావున ... ముమ్ము ... అధికముగ కష్టించి పనిచేయవలెను. ముమ్మరముగ జరిపిన ఈ సత్యాగ్రహోద్యమము ప్రపంచమునందు ... ఇంతవరకు విజయములనే ... బ్రిటిషువారు మన ... విషయము, మన బలముపై ఆధారపడియున్నది కాని ... ”

ద్వితీయ ఆంధ్రమహాసభ

దేవరకొండ (నల్లగొండజిల్లా)

(ప్రకటన ౧)

1 ద్వితీయాంధ్రమహా సభాసమావేశము నల్లగొండ జిల్లా దేవరకొండయందు 1340 ఫ ఫర్వర్ది నెల 29 30, 31 (3, 4, 5 మార్చి 1931) ... 14, 15 ... మంగళ బుధ గురువారములలో జరుపుటకు నిశ్చయింపబడినది

2 ప్రతినిధులుగా నుండగోరువారు రు 1-0-0 ... చెల్లింపవలసియుండును

3 ప్రతినిధులుగా చేరగోరువారు తమతమ తీర్మానములను ... చేయగోరువారు ప్రతినిన్నూ 20 ఫర్వర్ది 1340 ... ప్రార్థితులు

4 ఆహ్వానసంఘము ... పర స్థానికులకు భోజనాది సమభావములు ... చేయుచున్నది.

5 దేవరకొండకు హైద్రాబాదు భువనగిరి ... మొదలైన స్టేషనులనుండియు సూర్యాపేట మిర్యాలగూడెములనుండియు నల్లగొండ మీదుగా మోటారు సర్వీసులు కలవు. పులిజాల వెంకట రంగారావు ... ఆహ్వానసంఘాధ్యక్షులు. ... ఆహ్వానసంఘ కార్యదర్శి.

భారతీయుల స్వాతంత్ర్య సమరము

ప్రపంచమంతయు గమనించుచున్నది

రవీంద్ర కవీంద్రుని అభిప్రాయము

డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారు జనవరి 30 తేదిన కొండుకేదిబు సభను గూర్చి తమ యభిప్రాయమేమి యని యడుగగా ... చెప్పిరి —

“భారతదేశము యొక్క స్వాతంత్ర్యమునకై భారతీయులు జరుపుచున్న యీ పోరాటమును ప్రపంచమంతయు గమనించుచున్నది. ఈ పోరాటమును శాంతియుతమై భారతదేశము యొక్క ... సంప్రదాయములకు ... ముగా నున్నది. ఈ నూతన ... సమరపద్ధతుల ప్రభావమెట్టిదో గ్రహించుటకై ప్రపంచమంతయు ... చున్నది. మనదేశము యొక్క ఆర్థిక సంస్కారములను సాంఘిక సంస్కారములను ... సహకార భావముతో ... ”

ప్రకటన

హైద్రాబాదు కోల్లా—తోట—పంటల ప్రదర్శన

ఇందువల్ల అందరికి తెలియజేయునదేమనగా హైదరాబాదు పట్టణములో పబ్లిక్ గార్డెనులో (బాగ్ ఆం) నందు ౨౨, ౨౩ ఫర్వర్ది ౧౩౪౦ ఫసలి (౨౮, ౨౯ ఫిబ్రవరి ౧౯౩౧) తేదీలలో కోల్లా తోట పంటల ప్రదర్శనము జరుగును. ఇందు దేశీయ ఫల, పుష్ప, కూరగాయలయొక్కయు, పుంజుల, ... కోడిపిల్లల గుడ్ల యొక్కయు మంచి నమూనాలు తెచ్చినవారికి బహుమతులి ... ను.

ప్రదర్శనము ౨౨ ఫర్వర్ది ౧౩౪౦ ఫసలి (౨౮ ఫిబ్రవరి ౧౯౩౧) నాడు సాయంత్రము మూడున్నర గంటలకు ప్రారంభమగును. ... వరకుండును.

ప్రదర్శనముచూడగోరువారికి టిక్కట్టు వెల ... (రు ౦, ౧, ౦) నమూనాలు దాఖలు చేయగోరువారికి దరఖాస్తు ఫారములు నిబంధనల ప్రతులు ఈ క్రింద వ్రాయబడిన కార్యస్థానమందు ఉచితముగానీయబడును.

మహారమే నిజామత్ జిరాయత్ సర్కారుఆలీ
స్టేషన్ రోడ్డు హైదరాబాదు (దక్కన్)

మహమ్మద్ అబ్దుల్ మజీదు
జనరలు సెక్రటరీ
హైదరాబాదు తోట పంటల
కోల్లా ప్రదర్శనము

ఉప్పు శాసనోల్లంఘన చరిత్ర

బొంబాయి ప్రెసిడెన్సీ సాల్టు రెవిన్యూ కలెక్టరుగారి నివేదిక

బొంబాయి రాజధాని సాల్టు రెవిన్యూ కలెక్టరుగారు తమ వార్షిక నివేదికయందు గత వత్సరము జరిగిన లవణ సత్యాగ్రహ చరిత్రను వివరించిరి. అందునుండి ముఖ్యభాగములు దిగువ ముద్రితములు.——

ఈ ౧౯౨౯-౩౦ సంవత్సరము వంటగల చివరి భాగములో శాసనోల్లంఘనోద్యమము ప్రారంభమయ్యెను. యం. కె. గాంధిగారిచే యీ యుద్యమము ప్రారంభింపబడెను. ఉప్పుపన్ను నిరాకరణముతో యుద్యమము ప్రారంభింపబడెను. ఆయన కొందరు వాలంటీరులను వెంటనిడుకొని అహమదాబాదు ఆశ్రమమునుండి కాలినడకను బయలుదేరి సూరతు జిల్లాలో సముద్రతీరమునకు దగ్గరగానున్న దండి సముద్ర తీరమునకు బయలుదేరిరి. మార్గమధ్యమందలి ప్రజలను సత్యాగ్రహము చేయవలసినదిగా ప్రోత్సహించుచు ఉప్పుపన్ను నిరాకరించవలసినదని బోధించుచు వెళ్లిరి. ఆయనయొక్క ఆశ్రమమునుండి కొందరు ప్రచారకులను రాజధానిలోని వేర్వేరు భాగములలో ప్రచారము చేయుటకై పంపిరి. వారు ఉప్పుచట్టమును ఉల్లంఘించుటకై ప్రజలను ప్రేరేపించిరి. రాజధానిలోని వేర్వేరు ప్రాంతములందుగల ఉప్పుకొఠారులపై దాడి వెడలిరి.

౧౯౩౦ మార్చి ౧౧ తేదినుండియు సాల్టు రెవిన్యూ కలెక్టరుకు సదరు డిపార్టుమెంటుకు మాత్రమే సంబంధించని వ్యవహారములందు కూడ అధికారము చెలాయించుటకై బొంబాయి గవర్నమెంటు వారు అనుమతి నొసంగిరి. కాని, పోలీసు సూపరింటెండెంటుల యధికారము క్రింద [illegible]దళము సర్వ సంసిద్ధముగా నుంచబడెను.

ప్రథమ దశలో కనిస్టేబిల్ హోదాకు తక్కువలేని పోలీసు ఉద్యోగులందరకును సాల్టుయాక్టు ౩-సెక్షన్ ప్రకారము అధికార మొసంగబడెను. ఇండియా గవర్నమెంటు వారే యీ యుత్తరువును జారీచేసిరి. జిల్లా అధికారులతో కూడ సంప్రతించి అవసరమైనప్పుడెల్ల సాల్టుడిపార్టుమెంటు సిబ్బందిని ఆయా ప్రదేశములందు ఆయత్తపరచుచు ఆయా స్థానిక ప్రదేశములందు గల యల్లరులను ఉప్పు శాసనోల్లంఘన ప్రయత్నములను, అణచివేయ గల్గితిమి. జిల్లా అధికారులకు కూడ అవసరమైన సందర్భములలో సాల్టుడిపార్టుమెంటు వారు తోడ్పడుచుండిరి. ఆయా సందర్భములలో పోలీసువారికి తోడ్పడి ప్రజలు ఉప్పుచట్టమును అతిక్రమించకుండ చేయవలసి వచ్చెను. కొన్ని కొన్ని ఉప్పుకొఠారులలోనికి జనులు ప్రవేశించకుండ గేట్లు, నిర్మాణము చేయవలసి వచ్చెను.

౧౯౩౦ ఏప్రిలు ౬ తేదిని ఉప్పు చట్టము మొట్టమొదట అతిక్రమింపబడెను. ఆనాడు దండి సముద్ర తీరమున సహజముగా ఏర్పడియున్న సిద్ధ ఉప్పును గాంధిగారు ప్రోగుచేసికొని తెచ్చిరి. ౧౯౩౦ ఏప్రిలు మొదటివారములో జనసామాన్యమంతయును ఉప్పుచట్టము నతిక్రమించుటకు పూనుకొనిరి. యీ యుద్యమము నానాటికి బలవత్తరమై విజృంభించెను. సముద్రతీరములందు సూర్యరశ్మికి సహజసిద్ధముగ నేర్పడిన పర్రలనుండియే యుప్పును బాహాటముగా ప్రోగు చేసికొని రానారంభించిరి. సముద్రపు కయ్యలనుండియు ఉప్పుకోటి యొద్దుల రాండియు తీసికొని రాసాగిరి. ఈరీతిగా ఉప్పుతీసికొనిపోవు చుండినవారి వశమందున్న ఉప్పును మాత్రము లాగికొని వారిని అరెస్టుచేయక విడిచిపెట్టుట మొదట జరిగెను. అటుపిమ్మట ముఖ్యమైన నేరస్థులను మాత్రమే అరెస్టుచేయడమైనది. గాంధిగారి అనుచరులలో నొకజట్టువారు అహమ్మదాబాదునకు ఉత్తరముగానున్న వీరాంగం, ధాందూకా తాలూకాలలోని ఉప్పు పర్రలలోనుండి ఉప్పుతీసికొని పోవలెనని సంకల్పించిరి. వారు వీరాంగాము ధాందూకాలనిచ్చుగా ఉప్పుపర్రల ఉత్తర సరిహద్దును దాటివెళ్ల వలెనని యత్నించిరి. కతియావాడునుండి కూడ కొందరు కాంగ్రెసు ఉద్యమాభిమానులు వచ్చిచేరిరి. పోలీసువారు ఎంత కట్టుదిట్టము చేసినను ఉప్పుపర్రల సాంకేతిక ఘటదళము ఎంత ప్రయత్నించినను వీరాంగంలోగల మెట్టసుంకముల శాఖయొక్క సిబ్బంది ఎంత ప్రయత్నముచేసినను యీ సత్యాగ్రహుల నడ్డుపెట్టజాలకపోయెను. కొందరు సత్యాగ్రహులు నిషిద్ధ లవణమును దొంగిలించి తెచ్చి అహమ్మదాబాదు వీధులలో బహిరంగముగా అమ్మివేసిరి.

దండినుండిగాంధిగారు కరాడికి వెళ్లిరి. అచటనుండి యీయుద్యమము నూతనమైన తీవ్రరూపమును దాల్చ నారంభించెను. సముద్రపునీరు కాగబెట్టి ఉప్పుతయారు చేయుటయును, సముద్రతీరము లందుగల సహజ లవణరాశిని దొంగిలుటయును అంత ఉపద్రవకరములైన పనులు కావు, కాని, ఉప్పు కొఠారులపై దాడివెడలుటకే నిశ్చయించితిమని అటుపిమ్మట బెదరించుట కారంభించిరి. పోలీసు అధికారులను సాల్టుడిపార్టుమెంటు అధికారులను లక్ష్యముచేయకుండ ఉప్పుకొఠారులలోనికి ప్రవేశించి దొంగిలించుటకు పూనుకొనిరి. ఆకొఠారులలో ఉన్న ఉప్పునకు ఉప్పుపన్ను చెల్లింపకుండ దొంగిలించుటయే వారు పూనుకొనిన పని. ధర్సన ఉప్పుకొఠారులపై దాడివెడలెదమని గాంధిగారు ౧౯౩౦ ఏప్రిలు ౨౬ తేదిని ప్రకటించిరి. భుల్సారు తాలూకాలోని యీ ధర్సన సమీపమందుగల చెర్వాడాలో గాంధిగారొసంగిన యుపన్యాసములో తమ సంకల్పమును స్పష్టరీతిగా ప్రకటించిరి. ఉప్పుచట్టము రద్దుచేయవలెనని మొదలను తన కోరికకు తగిన సమాధాన మొసంగబడనిచో మొదలనుకొన్న సంకల్పము ప్రకారము చేసెదనని ప్రకటించెను. కాబట్టి యీరీతిగా జనులు దండెత్తి రాకుండ అచటి ఉప్పుకొఠారులను రక్షించుటకై ధర్సన చెర్వాడా ఉప్పుకొఠారుల యొక్క ప్రధాన మార్గ ప్రవేశముల నన్నింటిని మూసివేయుటకై ౧౯౩౦ మేనెల మొదటి వారములో ముండ్లతీగెలు బిగించబడెను. ౧౯౩౦ మేనెల ౫వ తేది తెల్లవారుజామున గాంధిగారు అరెస్టుచేయబడి పోలీసువారి అధీనమున ఎరవాడ జెయిలులో నుంచబడిరి. కాని ఉప్పు కొఠారులపై దండెత్తవలయునని వారు నిర్ణయించిన ప్రకారముగా అనుచరులు ౧౯౩౦ మే మూడవ వారము ధర్సనవద్ద దండయాత్రలు జరుపబడెను. కాని జయప్రదము కాలేదు.

ఈ ఉప్పుకొఠారులలోని ఉప్పు అంతయు కంట్రాక్టుదారులదైన అగారములదై యున్నది. కాని, యీ కంట్రాక్టరుల యొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత గవర్నమెంటు వారిదై యున్నది. ధర్సనలోను చర్వాడాలోను గల ఉప్పుకంట్రాక్టరులు యీదండయాత్రలవల్ల చాలనష్టముల పాలైరి. ఇందువల్ల వీరు ఉప్పుతయారు చేయుట మానివేయవలసి వచ్చెను. అమ్మకము చేయజాలక పోయిరి. వీరియుప్పు అమ్మినను ప్రజలు ధర్సన ఉప్పును బహిష్కరించి కొనుట మానివేసిరి.

రత్నగిరి జిల్లాలోని శిరోడా ఉప్పుకొఠారుల మీదను, దాదారు తాలూకాలో వడాలా ఉప్పుకొఠారులమీదను కూడ దండయాత్రలు జరిగెను. ఈ దండయాత్ర మే 1[illegible] తేదిని జరిగి ముగింపబడెను. అనేకమంది అరెస్టుచేయబడిరి. అనేక మారులు లాఠీప్రయోగములు చేయబడెను. వడాలా ఉప్పుకొఠారులపై మొట్టమొదట మే 18 తేదిని దండయాత్ర జరిగెను. కడపటి దండయాత్ర జూను 1 తేదిని జరిగెను. మొత్తముమీద 7 దండయాత్రలు వడాలయందు జరిగెను. మేనెల 18,19, 21,22.23,25 తేదీలయందును, జూను 1 తేదీ యందును యీ దండయాత్రలు జరిగెను. పెద్ద జనసమూహము తండోపతండములుగా వచ్చి ఉప్పుతీసికొని పోసాగిరి. ఈ రీతిగా కంట్రాక్టరుల యొక్క ఉప్పు అపారముగా అపహరింపబడెను. ఈరీతిగా దండయాత్రలభీతి వడాలాలోను ధర్సనలోను జూను 10 తేదివరకును ఉండెను. అప్పుడు వర్షారంభమగుటచే యీ దండయాత్ర ప్రయత్నములన్నియు తుదముట్టెను.

కొలాబా జిల్లాలోను, రత్నగిరి జిల్లాలోను సముద్రతీరమునంతను సాల్టు డిపార్టుమెంటువారు కాపాడుచుండిరి. సహజముగా సముద్రతీరమున ఏర్పడియున్న ఉప్పుపర్రలను సత్యాగ్రహులకు అందకుండ నాశనము చేయవలసి వచ్చెను. యీ సాల్టు డిపార్టుమెంటువారు యీ కష్టకాలమును సమర్థతతో గడిపి జయప్రదముగా తమ అధికారధర్మమును నిర్వర్తించిరి. దుష్కరమైన పనులను చేయవలసినవారైరి. ఒక్కొక్కప్పుడు సాంఘిక బహిష్కారమునకుకూడ పాలైరి. అన్నము నీరుకూడ లభింపక కష్టముల పాలైరి.

వివిధవార్తలు

కేపు మంత్రికి ఉరిశిక్ష

కాన్పూరు (ట్రాన్సువాలు) సమస్యా విషయము మాటలాడ్త కేసులో క్రైస్తవ మంత్రికి ఉరిశిక్ష విధించబడెను. క్రితివారికి 3 సంవత్సరముల కఠిన కారాగారశిక్ష విధింపబడెను.

చర్చిలుగారు

సర్. విన్స్టన్ చర్చిల్ గారు భారతదేశ వ్యవహారములలో అభిప్రాయభేదము కలుగుటచే కన్సర్వేటివు పక్ష కార్యనిర్వాహక సభకు రాజీనామా ఇచ్చిరట. బాల్డ్విన్ గారికి వారికి అభిప్రాయభేదము కలిగినందున ప్రభుత్వమును పడగొట్టుటకు తాను చేయగలిగిన ప్రయత్నము చేసెదరట.

అనాథులకు వృద్ధులకు సహాయము

చెన్నపురి కార్పొరేషను వారిచే అనాథులకును వృద్ధులకును సహాయము చేయుట కంగీకరింపబడెను.

బ్రిటిషు పత్రికల విమర్శనము

గాంధీమహాత్ముడు బంధవిముక్తి నొందినపిమ్మట చేసిన ప్రకటనలను బ్రిటిషు పత్రికలు వ్యాఖ్యానము చేయుచు గాంధీగారు శాంతి విఘాతకుడని భావించుచున్నట్లు స్పష్టమగుచున్నదని మాంచెస్టరు గార్డియను వ్రాయుచున్నది. గాంధీగారి ప్రకటనలో రాజకీయ ప్రతిఘటనలు కలుగుచున్నవనియు, అటువంటి పరిస్థితులను సాగించుటయే అసంభవమనియు, మరికొన్ని పత్రికలు అభిప్రాయపడుచున్నవి. ఈ సమయమున గాంధీగారిని విడుదలచేసి శాసనోల్లంఘన ఉద్యమమునకు మరింత ప్రోత్సాహము కలిగించుటయే ఫలితమగుచున్నదని డెయిలీ మెయిలు సూచించుచున్నది.

అఖిలభారత స్వదేశీ ప్రదర్శనము

బొంబాయి నగరమునందలి ఆజాద్ మైదానములో ఈనెల తేదీలలో జరుగును. స్వదేశీ వస్తువులను ప్రదర్శింపబడును. ఇతర వివరములకు శ్రీ ఎ. ఎస్. ... సెక్రటరీ, గేటు వెస్టర్న్ హోటలు, ఓల్డ్ కస్టంహౌసు రోడ్, ఫోర్టు, బొంబాయి అని వ్రాయవలయును.

రాండవ రౌండు టేబిలు కాన్ఫరెన్సు

రౌండు టేబిలు మహాసభయొక్క ప్రథమ సమావేశమునకు జరిగిన చర్చల ఫలితము తేల్చుటకు రెండవ సమావేశము త్వరలో జరుపవలెనని బ్రిటిషు ప్రభుత్వమువారు తలచుచున్నారట. ఈ విషయమై ఇండియా మంత్రులు క్రొత్త వైస్రాయి లార్డ్ విల్లింగ్డన్ ప్రభువుతో ఆలోచించుచున్నారు. ప్రథమ సమావేశమునందు చేరని పక్షముల వారును కాంగ్రెసువారు రావలెనని ద్వితీయ సమావేశము భారతదేశమునందే జరుగునట.

మీరటు కేసు ఖర్చులు

మీరటు కుట్రకేసు విచారణకై యేదు లక్షల రూపాయలు ఖర్చు అయినవని ... భారత శాసనసభలో చెప్పిరి.

బర్మాలో భూకంపము

... జిల్లాలో కొన్ని ప్రదేశములయందు భూకంపము కలుగుటచే కొన్ని భవనములు కూలిపోయెను. ... ప్రాణహాని కలుగలేదు.

ఉరిశిక్ష

వంగరాష్ట్ర కారాగృహముల అధ్యక్షుడగు ఎ. ఎస్. సింప్సనుగారిని హత్యచేసిన యువకుల విచారణలో ఒకరికి చంద్రసేనుకు ఉరిశిక్ష విధింపబడెను. మిగిలిన ఇద్దరకు ... శిక్షలు విధింపబడెను. ...

సత్యాగ్రహవార్తలు

జనాబా సత్యాగ్రహము

బొంబాయిలో జనాబా ... కుడిచివేసినందుకు ... లేబలు అరెస్టు చేయబడిరి.

బొంబాయి కాంగ్రెసు నాయకులకు శిక్ష

బొంబాయి నగరమున క్రిమినలు అరెస్టు చేయబడిన కాంగ్రెసు నాయకులకు క్రిమినలు లా సవరణ చట్టము (౧) (౨) సెక్షనుల ప్రకారము చెరి ౯ నెలల కఠినశిక్ష విధింపబడెను.

విదేశవస్త్ర పికెటింగు

మద్రాసునగరమునందు ఫిబ్రవరి ౨౨ తేది సాయంత్రము సిద్ధంగి వీధి రత్నబజారు, దేవరాజ మొదలి వీధులలోని విదేశవస్త్ర దుకాణముల యెద్ద ... వాలంటీరులు పికెటింగు చేయుచుండగ పోలీసువారు వాలంటీరుల చెదరగొట్టిరి. ౨౦ మంది పికెటరులు గాయపడిరి. పోలీసువారి లాఠీప్రయోగమును నిరసించుచు స్త్రీలు జాతీయ పతాకములను, ప్రకటనా పత్రములను పట్టుకొని ముఖ్య వీధులగుండ యూరేగిరి. రెండు మోటారు బండ్లలో పోలీసువారు వారి వెంట నుండిరి.

పండితుగారి విడుదల

పండితు మోతీలాలుగారి అల్లుడు ఎస్. ఆర్. పండితుగారిని యెట్టి షరతు లేకుండ విడుదలచేసిరి.

పత్రికా సంపాదకులకు శిక్ష

కలకత్తానగరములోని ఆనందబజారు పత్రిక ... మాన్య పత్రికల సంపాదకులకు రాజద్రోహనేరము క్రింద చెరి తొమ్మిదినెలల కఠినశిక్ష విధింపబడెను. ... సంపాదకులకు ... చట్టములను ఉల్లంఘించినందుకు ... నెలల శిక్ష విధింపబడెను.

విఠలభాయి గారి ఆరోగ్యము

విఠలభాయిగారికిప్పుడు డాక్టరు పురుషోత్తం పటేలుగారు డాక్టరు గిల్డరు షా, మున్నగువారి ఆలోచనననుసరించి చికిత్స చేయుచున్నారు. దగ్గు కలదు. క్రమేణ ఆరోగ్యము కలుగు సూచనలున్నను, వారికింకను బాధ తొలగలేదు. శస్త్రచికిత్స అవసరము లేకుండ యూరోపు ఖండము నందలి నౌకరేవు ప్రదేశమున నుంచి చికిత్సచేయుట మేలని తలంచబడుచున్నది.

హిందూ ముసల్మాను కలహము

రావల్పిండి (పంజాబు) కు ౨౦ మైళ్లు దూరమున గల బీవాలు అను గ్రామములోని విద్యార్థి వసతి గృహమునందు ముసల్మాను ఉపాధ్యాయుడు గొడ్డు మాంసమును వండుచుండుటచే సిక్కులును హిందువులును అట్లు చేయరాదని అతనిని హెచ్చరించిరి. అతడు చుట్టుపట్టు ముసల్మానుల సహాయమునకు తెచ్చుకొని అగ్రాసనమును కొల్లగొట్టిరి. ... గ్రామములను తగులబెట్టిరి. దేవాలయములో గొడ్డు మాంసపు ముక్కలను పడవేసిరి. ఒక సిక్కు జమేదారును కాల్చి చంపిరి.

బర్మా అర్డినెన్సు

బెంగాలు ఆర్డినెన్సువలెనే ఒక ఆర్డినెన్సును బర్మాదేశములో వైస్రాయిగారు అమలు జరిపిరి. దుష్కృత్యములను చేయునట్టి కుట్ర సంఘముల నణచివేయుట కీశాసనము ప్రవేశపెట్టబడుచున్నదని గవర్నరు జనరలుగారు సూచించిరి.

సత్యమేవ జయతే

అహింసయే పరమ ధర్మము

పరమ పవిత్రమును, శ్లాఘనీయమును నగు నీధర్మమార్గమును పరిత్యజించిన భారతీయులు పంచకులని నిరసింపబడుదురు

గాంధీమహాత్ముని యుద్బోధ

గాంధీమహాత్ముడు అలహాబాదు నగరమున ఫిబ్రవరి ౧౧ తేదిని యుపన్యసించెను. నిర్బంధ విముక్తి కలిగిన పిమ్మట బహిరంగసభలో నుపన్యసించుట కిది ప్రథమ పర్యాయము. అచట లక్షలకొలది జనులు గుమిగూడిరి. మహాత్ముడు వేదిక నెక్కినంతనే ... భారత నారీమణులకు వానరసేనను ప్రశంసించెను. అనంతరము మహాత్ముడిట్లు ప్రసంగించెను —

సత్యమును అహింసను విడువకున్నచో విజయము నిశ్చయము. ఇట్టి పవిత్రపులు కూడ నధికముగ త్యాగము చేయుచున్నారని నేను గ్రహించగలిగిన వెంటనే నా సత్యాగ్రహమును భగవంతుని యనుగ్రహించెనని నమ్మకము నాకు కలిగినది. సత్యమును అహింసను విడువక ఉద్యమమును సాగించుచున్నచో మనకు జయము నొసంగుటకే భగవంతుడు నిశ్చయించెను. ... భారతదేశమునందలి ప్రజలందరును అన్ని మతముల వారును ... వరకు సాధ్యమగుటయే ... యుద్ధమునకు ... హిందువులు మహమ్మదీయులు ... పార్శీలు మున్నగు భేదములు ... కూడదు.

... ఇంగ్లీషు మహమ్మదీయులను హిందువులను ... యుద్ధమునకు ... ఇంతవరకు మీరందరును అహింసా ధర్మము నవలంబించుచున్నారని నేనెరుగుదును. కాని ఈ విషయమున మన మెంతో అభ్యసించవలసియున్నది. ... అహింసా తత్వమునకు భిన్నమగు ... దైవసాక్షిగా మనము ప్రమాణము చేసియున్నాము. కావున మనమీ యుద్ధమును అహింసా మార్గముననే సాగించవలయును. ప్రమాణమును అతిక్రమించినచో పరమ పవిత్రమును శ్లాఘనీయమునగు నీధర్మమును పరిత్యజించెడి భారతీయులు పంచకులని భగవంతుడు నిరసింపబడుదురని ... నిరోధించుదుము.

అదృష్టము మీ కొరకెదురుచూచుచున్నది

ఇనాములు ... పొందుటకై ... అగ్గిపెట్టెలనమూనాలను నొసగుటకై ... ప్రకటించిన సంగతి ఎల్లరికీ తెలిసియేయున్నది. ... ఇదివరకు చేయబడిన లాటరీ బుక్కు ... మాకు చేరినపిమ్మట ఇనాములు ... తెలుపబడును. ...

వాణీ అండు కంపెనీ
ఇనాములు బజారు హైదరాబాదు దక్కను

విలేఖరులకు సూచన

(౧) జోగిపేట ఆంధ్రమహాసభ (బి. వెం. గారు) (౨) వడిత కేశవరావుగారు తెచ్చిన సాంఘిక సంస్కరణ చిత్తు శాసనము. (నా. రు. గారు) ప్రకటింపబడవు.

గో. ప. సం.

గోలకొండపత్రిక
ప్రమాదూతనామసంవత్సర శాఖ బ౹౹ ౨
బుధవారము

జనపరిగణనపు ప్రాముఖ్యత

జన పరిగణన (మర్దుంషుమారి) మన దేశమున క్రీ. శ. ౧౮౭౧ సం ప్రారంభమైనది. ఇది మొదలు చేయబడి దాదాపు ౭౦ సంవత్సరములు గడచినను జనసామాన్యమునకు దీని ప్రాముఖ్యత గమనింపినట్లు తోచదు. అయినను ఇపుడిపుడు పట్టణవాసులు కొందరైనను దీని అవసరమును గ్రహించిరని చెప్పవచ్చును. జనాభా లెక్కలు దేశమునందలి మొత్తము జనసంఖ్య తెలుపుటయే గాక ఏయే వృత్తివారెందరు, ఏయే జాతివారెందరు, ఏయే భాష మాట్లాడువారెందరు, ఎందరు మంది గలరో, ఏయే పోలికలు, సక్రమపయోగ పడువారెందరో, విద్యావంతులెందరో విశదపరచును. కనుక నీయంకెలు ముఖ్యముగ రాజకీయ విషయముల కెంతో సహాయకారి యగును.

ఇట్టి జనోపయోగమైనట్టియు ప్రాముఖ్యమైనట్టియు జనపరిగణనము గూర్చి మన ప్రభుత్వమువారు వేలకు వేలు వెచ్చించుచున్నారు. అయినను సరియైన ఫలితము కలుగుటలేదని చెప్పిన ఆశ్చర్యపడ నవసరము లేదు. ఏలనన ఈయంకెల దెలిసికొనుట గూర్చి ప్రజల తోడ్పాటు వలయునంతలేదు. జనసామాన్యమి కను జనాభాలెక్కల అవసరమెంతమాత్రము గాక, ముఖ్యముగ వ్యాపారిను స్తంభించి పోవుటచే దేశములోని అన్ని వృత్తులవారికి సార్థిక చిక్కులు సంభవించుచున్న నీసమయమున వారికష్టముల హెచ్చుచేయునదిగను, భావించుచున్నారు. ఈ విధముగ వారు తలచుటకు కారణము లేక పోలేదు. ఒకటి జనసామాన్యమునకే గాక విద్యావంతులని తలంపబడు వారికైనను జనపరిగణన విషయక జ్ఞానము లేకుండుట రెండవది ఈ జనాభా లెక్కలకై నియమింపబడు యుద్యోగులు జిల్లాలలో జనసామాన్యముపై అక్రమ భారము వేయుట. మాకు తెలిసినంతవరకీ రెండు కారణముల వలననే కొందరు లెక్కల గూర్చి అశ్రద్ధ జూపుచున్నారు. మరికొందరు జనపరిగణనమనిచె తాము కష్టించి సంపాదించిన ధనమున్యాక్రాంతమగునని వెరగొందుచున్నారు. ఇంకను కొందరు హాయిగా కాలము గడుప కుండ కష్టపరంపరలకు లోనైతిమని విచారపడుచున్నారు. ఇట్టి దురభిప్రాయములు దొలగించుటెట్లు? ఇదియే ముఖ్యముగ మనజనపరిగణన కార్యాధ్యక్షులాలోచించ దగిన విషయము వీనికై ప్రయత్నించి యుండిన జనపరిగణనమునందలి సరియైన ఫలితములు కనుగొనుటకు వీలుండెడిదనిన చెప్పవలెనా? ఇప్పుడైనను కాలము మించిపోలేదు. సరియైన పద్ధతు లాచరణయందుంచిన చాల మట్టుకు లాభము కలుగక పోదు.

జనాభా లెక్కల సందర్భమున ప్రజలు గమనించ దగినవి ముఖ్యముగ రెండు విషయములు. ఒకటి జాతి మతము. రెండవది భాష. జాతి మత విషయమున హిందువులు తమ సముచిత స్వభావములను వీడుట యుత్తమము. దేశోపయోగకరములగు విషయములకు ఆయాజాతియొక్క సంఖ్య అవసరము కాని శాఖోపశాఖల లెక్కయు, వివిధ మతముల యొక్కయు, అంకెలు కావు. భాష విషయమున ఆంధ్రులు తమ మాతృభాష ఆంధ్రమని వ్రాయించ వలయును. ఉర్దూ ఇంగ్లీషు భాషలు వచ్చునాయనికూడ ప్రశ్నించ బడును. ఈ రెండు భాషలలో వ్రాయను చదువను వచ్చిననే ఈభాషలలో ప్రవేశము కలదని వ్రాయించ వలయునుగాని యేమో నాలుగు పదములు గ్రహించ గలిగినంతనే వచ్చునని తెలుపరాదు. ఇవి సామాన్య విషయములైనను గట్టివైనను ఎన్నదగినవియు మెంచ దగిన విషయములుగ నుండును. కనుక దేశీయుల నీవిషయముల శ్రద్ధవహించుటకై కోరుచున్నాము.

జనపరిగణనాధికారులచే నియమింపబడు కార్యనిర్వాహకులు తమ విద్యుక్త ధర్మములను చక్కగా నిర్వహించ వలయును. వారి ప్రయత్నముపైననే జనాభా లెక్కలయొక్క సరియైన ఫలితమాధారపడి యుండును. ఈనిర్వాహకులు తాము చేయుపని మొదట బాగుగ గ్రహించి తామునియమింప బడిన ప్రదేశము నందలి జనులకు జనపరిగణనాంశములను తెలిపి సరియైన విషయములను తెలిసికొనుటకు ప్రయత్నించ వలయును కాని నెత్తిమీదవేసిన పనిని నెపులనో ముగించుటకై పూనుకొనరాదు. జనాభా లెక్కలు దేశీయులకు సంబంధించు నట్టివి కాన అంకెల లెక్కించు వారును, వారిపైనుండు పరిశీలకులును, ఇతర అధికారులును తాము దేశసేవ జేయుచున్నామని తలంచ వలయును. ఈయుద్దేశము ముందిడుకొని వీరు కార్య నిర్వహణమునకై పూనుకొనిన దేశమునకును, ప్రభుత్వమునకును, లాభప్రదముగ నుండ గలదు.

భూరి విరాళము

మహా ఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారు అఖిల భారత స్త్రీ విద్యా సంఘమునకు రెండులక్షల భూరి విరాళ మొసగిరని తెలుపుటకు సంతసించు చున్నాము. శ్రీ వారింతకు మున్ను అలీగఢు, కాశీ, మొదలగు విశ్వ విద్యాలయములకును, ఇతర పాఠశాలలకును, అపారధనమును నొసంగి తమ విద్యా ప్రియత్వమును ప్రపంచమునకు చాటిరి. కనుకనే వీరికి "సుల్తానుల్ ఉలూం" అను బిరుద మొసగ బడెను. వీరొసగిన రెండు లక్షలు స్త్రీ విద్యా సంఘమునకగుటచే వీరికి స్త్రీ విద్యపైగూడ నభిమానము గలదని తేటపడుచున్నది.

ఇపుడు మన రాష్ట్రమునందు ప్రాథమిక బాలికా పాఠశాలలు కలవు. [illegible] దేశభాషయందు, ఆయా ప్రజల మాతృభాషయందు విద్య గరుపబడుచున్నది. కాని బాలికల మాతృభాషలో మాధ్యమిక, ఉన్నత విద్య బోధించుటకు వసతులు కల్పింప బడలేదు. పత్ర్యారణము చేతనే ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శిగారు ఆంధ్ర బాలికలకు ప్రవేశ పరీక్షయందు ఆంధ్రము ప్రధాన భాషగ నొసప్ప అట్టి పరీక్షను వారికొఱకు మాత్రమే నేర్పరచుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారిని కోరి యుండిరి. ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శిగారు ఆంధ్రము ప్రధాన భాషగ నుండునట్టి ఉన్నత పాఠశాలను స్థాపించుటకై కోరియుండలేదు. గృహముల నుండి పద్ధతిపై జదువుకొనిన వారికి విశ్వవిద్యాలయ మకుటమున పరీక్షకై కొనుటకు మాత్రమే సూచించిరి. కాని రిజిస్ట్రారు గారందులకు గూడ సమ్మతింప లేదు. మన ప్రభువుగారు స్త్రీ విద్యాభివృద్ధికి అపారధన సహాయముచేయు చుండుటచే ఈ విషయము ప్రభువుగారి దృష్టికి తేబడిన వారీ పరీక్షమాత్రమే నుంచుటయు గాక ఆంధ్ర బాలికలకై ప్రత్యేకోన్నత పాఠశాల స్థాపించుటకై ఆజ్ఞ ప్రసాదించ గలరను నమ్మకము గల

ఆంధ్రమహాసభా ప్రయత్నములు

తాలుక్దారీ మహకమా ద్వారనే ప్రభుత్వమువారి సెలవు పొందవలయునని సభ మువారు తలంచినట్లు తెల్లయుచున్నది. గత వత్సరము మెదకుజిల్లా తాలుక్దారుగారట్లే చేసియుండిరి. ఏర్పాట్లింకను చాల చేయవలసియున్నవి. కావున ప్రభుత్వమువారి అనుమతికొఱకు ఆంధ్రజిల్లాలవారు ఎదురు చూచు చుండగలరు.

29_30_31 ఫర్వర్ది 1349 ఫ. తేదులలో ద్వితీయాంధ్ర మహాసభ దేవరకొండలో జరుపుటకు నిర్ణయింపబడినది.

ప్రభుత్వమువారి యాజ్ఞను పొందుటకై ప్రజల ప్రయత్నములు జరుగుచున్నవి. కేంద్రసభ ప్రచారకులగు శ్రీ ఉన్నవ వేంకటరామయ్యగారు కోదాడ హాల్యాడు గుడిపల్లి పెనమలివర్గపల్లి మేడవరం పులిచర్ల నిడిగల్లు పెద మునుగల్లు ఏకయరా గ్రామములకు వెళ్లి ఆంధ్రమహాసభ యొక్క యోగములను ప్రజలకు తెలుపుచు ఆహ్వానసంఘ పక్షమున మహాసభకు విరాళములు వసూలుచేయుచున్నారు. 26_4_40 తేదిన దేవరకొండకు వచ్చి ఇచ్చటి పరిస్థితులను విచారించి నల్లగొండకు వెళ్లినారు,

[illegible] సుమారు [illegible] వార్తా [illegible] తెలియుచున్నది (ఎచ్ ఎస్ ఎన్)

జననమరణములు

బహాదుర్ [illegible] లో హైదరాబాదు నగరమునందు 5 దును శిశువులు జన్మించిరి ఒక సంవత్సరములో 48 శిశువులు మరణించిరి 600 [illegible] ధనదపడెను 14 [illegible] ప్లేగు [illegible] 29 [illegible] 25 [illegible]

కీ॥ శే॥ పింగిలి జనార్దనరెడ్డిగారి వార్షికోత్సవము

మొన్న శనివారము జనవరి ౨౬వ తేది నాటికి సరిగా పింగిలి జనార్దనరెడ్డిగారు గతించి రెండు సంవత్సరములు నిండెను. ఆనాడు ప్రాతః రెడ్డిహాస్టల్ విద్యార్థులతో పాటు రెడ్డిగారి జనకులును బంధువులును కొత్వాలుగారును మున్నగువారనేకులు రెడ్డిబాగులో వారి సమాధిపై ౫౦౦౦ రూపాయలు ఖర్చుచేసి కట్టించిన వారి సమాధిదగ్గర పుష్పమాలలుంచిరి. తర్వాత నచ్చటి రెడ్డిబాగులో సుమారు ౫౦౦ కన్న యెక్కుడు బీదవారికి భోజనములిడిరి మరియు బీదలగువారికి కొందరికి వస్త్ర దానములు చేసిరి. అనాథాలయములకును, వృద్ధాలయములకును ఫలములను పంపిరి.

ఆనాడు సాయంకాలము రెడ్డిహాస్టలులో బహిరంగ సభచేసిరి. సభకు నవాబు రాయ విశ్వేశ్వరనాథరావుగారును నవాబు శివరావుగారును అర్యాముదు అయ్యంగారును, రా॥ రామకృష్ణారెడ్డిగారును మున్, ముత్యంరెడ్డిగారును పండిత కేశవరావుగారును జగ్ మోహనలాలుగారును దిగంబరరావు నరసింగారును మున్నగువారనేకులు వచ్చియుండిరి.

సభ సాయంకాలము ౬ గంటలకు నవాబ్ అలీ యావర్జంగు బహాదురుగారి యాజమాన్యమున ప్రారంభమయ్యెను. కొత్వాలుగారు పి. వి. యక్, రెడ్డి (ఇంజనీయరుసాబ్) గారును అధ్యక్షుల నెన్నుకొనిరి. ప్రార్థనానంతరము కీ. శే. రెడ్డిగారిని గురించి రామచంద్రనాయకుగారు అర్ధగంటవరకు రెడ్డిగారి యభిప్రాయములను గుణములను గురించి ప్రశంసించి యాదర్శముగా నిరూపించిరి. తర్వాత మాడపాటి హనుమంతరావుగారు ఆంధ్రమందు కీర్తిశేషులను విద్యార్థులు నిదర్శనపాత్రునిగా గైకొనుటకు బోధించి అందరును ఆంధ్ర భాషాభిమానులై యుండవలెనని చెప్పిరి.

వారితర్వాత కొత్వాలు వెంకటరామారెడ్డిగారు అర్ధగంటకన్న నెక్కుడుగా కీ. శే. జనార్దనరెడ్డిగారు తన దత్తపుత్రులుగా నుండిరనియు వంశమునకు తండ్రికి కలిగిన వ్యసనము కలిగినదనియు నచట జీవితాంశములను చూపించుచు కీ. శే. ప్రశంసించి వారియకాల మృత్యువు నకు చింత ముతో గొప్పకష్టము కలిగించెనని చెప్పిరి. పిమ్మట పింగిలి వేంకటరామారెడ్డిగారు (కీ. శే. అయిక్కల జనకులు) తాము గత సంవత్సరము వాగ్దానము చేసినరీతిగా

౫౦౦౦౦ రూపాయిలు విద్యార్థి వేతనములకును

౫ ౦౦ కీ. శే. ల వార్షికోత్సవమునాడు బీదలకన్న దానమునకును

౨౦౦౦ విద్యార్థుల వ్యాయామ పోటీలలో కృతార్థులకు బహుమానము లిచ్చుటకును కొన్ని నిబంధనలతో శాశ్వత నిధిగా నిచ్చిన విషయములను చదివిరి.

(నిబంధనలు వాని సంబంధమగు వివరములు త్వరలో పత్రికయందు ప్రకటింపబడును)

తర్వాత కీ. శే. రెడ్డిగారి జీవిత చరిత్రయు వారి రచనలును గ్రంథరూపముగా నింగ్లీషులోను ఉర్దూలోను తెలుగులోను ప్రకటింపబడిన పెద్ద గ్రంథము సభ్యులందరికిని నిచ్చిరి. (అన్య గ్రంథములు నిజామురాష్ట్రములోని గ్రంథాలయముల కుచితముగా శ్రీ పింగిలి వెంకటరామారెడ్డి గారికి వ్రాసికొనిన లభింపగలవు ఇంకను గ్రంథాలయముల కింతకు నిచ్చు నేర్పాటు చేయబడును.

తర్వాత ప్యాటుగారు కీ. శే. లను ప్రశంసించి రెడ్డిందరత్తపుత్రుకు యీ యుత్సవమును నిరంతరము జరుపుచుండుటకై యుపోద్ఘతించెను. సభ రాత్రి ౮ గంటలకు ముగిసెను.

కీ. శే. పింగిలి జనార్దనరెడ్డిగారు

సికింద్రాబాదు ప్లేగు రిపోర్టు

జనవరి ౨౯ వ తేది అంతమగు వారమున సికింద్రాబాదులో ౭౫ గురు వ్యాధి గ్రస్తులై 33 గురు మరణించిరి. బొలారంలో ఒకడు వ్యాధి గ్రస్తుడయ్యెను, వ్యాధి ప్రారంభమైన నాటినుండి 3౭౦ మంది వ్యాధిగ్రస్తులై ౨౪౯ గురు మరణించిరి.

సంస్థాన ప్రజల హక్కులు

సంస్థానప్రజామహాసభ కార్యదర్శి అభిప్రాయము

సంస్థాన ప్రజామహాసభ కార్యదర్శి బొంబాయినగరమున మార్తనాల్డుగారి ప్రసంగము గూర్చి యిట్లు దెల్పిరి:—

సంస్థానప్రజలు బ్రిటిషుఇండియావారికన్న వెనుకబడియుండలేదు. వీరుకూడ సత్యాగ్రహోద్యమమునందు పాల్గొనియున్నారు. భావిరాజ్యాంగ విధానమునందు సంస్థానప్రజలకు పౌరహక్కులన్నియు నుండవలయును. బ్రిటిషు ఇండియాలో వలె ఎన్నికల విధానమును పరిపాలనమును ఉండవలయును సంస్థానముల కంతరంగిక వ్యవహారముల గూర్చి స్వాతంత్ర్యమొసగు వరుసకు సంస్థానాధీశుల తోను ప్రజాప్రతినిధులు గల సంస్థలను నెలకొల్పుదుమనియు ప్రజాసామ్య ప్రభుత్వమే తమ పరిపాలనము యొక్క ముఖ్యసూత్రముగ నుండుననియు ప్రతిజ్ఞచేయవలయును.

గాంధీగారికి పంపినతంతి

సంస్థాన ప్రజామహాసభ కార్యదర్శి గాంధీ మహాత్మునికిని జవాహరులాలు నెహ్రూగారికిని దిగువ తంతి నంపెను,

అఖిల భారత సమాఖ్య సమస్యను సంస్థాన ప్రజల ప్రాథమిక హక్కుల గూర్చి ఆలోచించి నది పరిష్కరించ కూడదు. సంస్థాన ప్రజలనాయకు లిపుడు నిర్బంధము నందున్నారు. మణిలాలు కొఠారి గారు ప్రవాస శిక్ష ననుభవించుచున్నారు. ఈ నాయకుల అభిప్రాయములను తమకు తెలుపునట్లు అవకాశములు కలిగించవలయును. సమాఖ్యపౌరులకుండుహక్కులును దేని ప్రోద్బలము కలిగించుటకుగాను అత్యున్నత న్యాయస్థానమును సమాఖ్య శాశనసభలో ప్రాతినిధ్యమును, సంస్థానములలో ప్రజాస్వామిక ప్రభుత్వమును సంస్థాన ప్రజల కొసంగవలయును. కాంగ్రెసు కార్య నిర్వాహక సభజరుగునప్పుడే మేము కూడ మా సభను జరుప దలచితిమి. కనుక స్థలము తేది తెలుపుడు.

వృక్షాభిమానులకిట్టి సమయము

మరల లభించదు

మావద్ద ఒక బాగను మామిడి వృక్షములను ఇతర వృక్షములను గలవు అవగా మల్గోబా, బేనిషా ఆదవన్న తోతాపరి, మరి తెల్ల విత్తనములను, సపోట, జామ, వృక్షములు, ఇంకను అన్నివిధముల వృక్షములు గలవు.

అభిలాషగలవారు దిగువస్థలమునకువచ్చి చూచుకొని ఖరీదు చేయవచ్చును.

స్థానిక వార్తలు

ముగ్గురు హతులగుట

హైద్రాబాదునుండి వాడీకిపోవు మార్గములో నున్న శంకరపల్లి స్టేషను సమీపమున వారధిపైనుండి ముగ్గురు పోవుచుండిరి హఠాత్తుగా గుడ్సుబండి (మాలుగాడి) రాగ వారలకు తప్పుకొనుటకు వీలు కల్గనందున ఎంజను క్రిందికి వచ్చుటచే హతులైరట. ఒకని చంకలో శిశువుండెననియు, ఆశిశువును క్రిందికి పారవేసిరనియు అనుమానింపబడుచున్నది

(ఎచ్. ఎస్.)

బి. ఇ. పరీక్ష

ఇంజనీరింగు పోటీ పరీక్షకు పదార్థ విజ్ఞాన, రసాయన శాస్త్రముల పరీక్ష నిర్బంధముగ చేయుట గూర్చి ఆలోచన యందున్నట్లు తెలియుచున్నది.

(ఎచ్ ఎస్)

విరాళము

శ్రీ నిజాం ప్రభువుగారు సార్వభౌముని ఆసుపత్రి నిధికి రెండు వేల పౌనులు (సుమారు, రు 3-0000 లు) విరాళ మొసగిరి.

నిజాం రైల్వే ఏజెంటు

ఎచ్ డబ్ల్యు. జెమెసన్ గారు కొలది రోజులలో తమ పదవి వదలుకొనెదరని తెలియుచున్నది

ప్లేగు రిపోర్టు

ఇప్పటివారముతో అంతమైన హైద్రాబాదు నగరమున [illegible] గురు వ్యాధిగ్రస్తులై 3 గురు మరణించిరి వ్యాధి ప్రారంభమయిన నాటినుండి [illegible] గురు వ్యాధిగ్రస్తులై [illegible] గురు మరణించిరి హెల్తుక్యాంపులలో [illegible] గురు నివసించుచున్నారు గృహములకు తిరిగివచ్చిన వారి సంఖ్య [illegible]

తహసీల్దార్ అభ్యర్థుల యెన్నిక

ఈ క్రింది గ్రాజుయేటు అభ్యర్థులు తహసీల్దారీ పదవుల కై బోర్డుచే యెన్నుకొనిరి. వీరు ముందు మెడికలు బోర్డు చే పరీక్షింపబడవలయును —

(1) ముజప్ఫర్ హుసేన్ సా॥ (2) బసీరుల్ హసన్ సా॥ (3) గులాం అహమదు ఖురేషి సా॥ (4) మహమ్మదు మహిబూబలీఖాన్ సా॥ (5) ఎన్ బి వెంకటరామయ్య గారు (6) బషీరు అహమదు ఖాజా సా॥ (7) మహమ్మదు నసీరుల్లా సా॥ (8) సయ్యదు మహమదు అహమదు రజ్వీ సా॥ (9) మహమ్మదు గౌసొద్దీన్ సా॥ (10) వాసుదేవరావు గారు (11) మిర్జా మొహియొద్దీన్ బేగు సా॥ (12) [illegible] వజ్జాదుహుసేన్ సా॥

సరోజిని నాయుడుగారు

శ్రీమతి సరోజిని నాయుడుగారు ఈవారములో బొంబాయినుండి ఇచటికి విచ్చేసెదరను వదంతి గలదు

[illegible]

[illegible] ధర్మవంతుడని పేరుగాంచిన [illegible] కొలువు మూడేండ్ల [illegible] హైద్రాబాదునుండి [illegible] ఈ కార్యదర్శిగా [illegible] తమ పూర్వపదవిపై వచ్చెదరు [illegible] హాఫీజుల్లా సా॥ తమ పూర్వపదవియగు [illegible] మొహతమిమ్ అగుదురని తెలియుచున్నది.

ప్రదర్శనము

వ్యవసాయ ప్రదర్శనము [illegible] మహారాజ సర్ కృష్ణప్రసాదు బహద్దరు యాజమాన్యమున పురోద్యానవనమున జరుగును

ప్రేక్షకులకు రెండణాల ప్రవేశరుసుము [illegible] పురోద్యానవనము [illegible] 21వ తేదీనాడు స్త్రీలకు ప్రత్యేక సమయ [illegible] తెలియుచున్నది

(ఎచ్. ఎస్. ఎస్.)

కింగు ఆఫుజాజ్

మహావీర ఫోటో కంపెనీవారిచే మొన్నటి రాత్రి ఎక్సెల్‌సియరు థియేటరులో "కింగు ఆఫు జాజ్" అను టాకీఫిల్ము ప్రదర్శింపబడెను. మొదటి నాటి యువరాజుల యాధిపత్యమున నను రెండవనాటి రెసిడెంటుగారి యాజమాన్యమునను జరిగెను.

స్వదేశీలీగు సభ

గత ఆదివారమునాడు సాయంత్రము స్వదేశీలీగు సికింద్రాబాదు పక్షమున మార్కెటు వీధిని గల దాదా రంగయ్యగారి [illegible] మాడపాటి హనుమంతరావు పంతులుగారి యాజమాన్యమున సభ జరిగెను, నాటివిషయము [illegible] హిందూదేశ పరిశ్రమల దుస్థితి: వాటి అభివృద్ధి చేయువిధానము శ్రీనివాసరావు శర్మగారు [illegible] ఆంగ్లమునందు ఏ. ఎస్. కె. అయ్యంగారు [illegible] యుపన్యాసమునే ఉత్సాహకరముగా నుపన్యసించిరి తదుపరి దేవేంద్రరావుగారు తెలుగున నుపన్యసించిరి. ముక్తేశ్వరరావుగారు పూర్వోదాహరణ సహితముగా సంఘీభావముగూర్చియు, ఖద్దరు ధారణము గూర్చియు నుపన్యసించిరి అధ్యక్షులు తమ యుపసంహారోపన్యాసమునందు పరిశ్రమలస్థితిని [illegible] ఖద్దరుధారణమును గూర్చి యుపన్యసించిరి. వందన సమర్పణతో సభ ముగిసెను,

(ఎచ్. ఎస్, ఎస్)

మోతీలాలుగారి శరీరస్థితి

పలువురికి ఆందోళన కలిగించుచున్నది

గత మూడు రోజులు మోతీలాలుగారి [illegible] నిశక్తతను ఎక్సురే పరీక్ష చేయుటకు ప్రయత్నింపబడు చున్నది. ఆనందభవనము యొక్క ద్వారములన్నియు మూయబడియున్నవి. ప్రేక్షకుల లోపలికి పోనిచ్చుట లేదు.

మోతీలాలుగారి శరీరస్థితి ఆందోళన కరము [illegible] మహాత్ముడు [illegible] [illegible]

శ్రీకృష్ణదేవరాయ వర్ధంత్యుత్సవము

(సొంత ప్రత్యేక ప్రతినిధి)

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ ... నిలయమందు ... 1. 2 1 31 ఆది వారము సాయంకాలమున శ్రీకృష్ణదేవరాయల వర్ధంత్యుత్సవము జరుపబడెను. రాజా బహద్దూరు ఎస్. వేంకటరెడ్డిగారు తణకల్లు వీరభద్రరావుగారు, ఎం. ఏ. జి. యస్. ప్రకాశరావుగారు, ఎం. ఎ. ఆర్. సుబ్బారావుగారు ఎం. ఏ. పి. వి. శర్మ బి. ఎ; శ్రీ ... రెడ్డి బి. ఏ. బి. యల్. విద్వాన్ విశ్వనాథ శాస్త్రి గారు ఎం. ఏ. శిరోమణి సూర్యనారాయణ శాస్త్రిగారు, భ ... చల ... నాయుడు గారు మున్నగు ప్రముఖులును. పెక్కుమంది స్త్రీలు పురుషులు నా విచ్చేసియుండిరి. శ్రీయుత జీ. యస్. ప్రకాశ రావు గారు అధ్యక్షత వహించిరి.

నిలయము కార్యదర్శియగు ఆదిరాజు వీరభద్రరావుగారు ప్రప్రథమమున మాటాడుచు మాఖ ... గత ... యలవారి పట్టాభిషేక దిన మగుటచే ఆ ... ఆదరి ... కదిన ప్రాముఖ్యమును గుర్తించ వలసియున్నదనియు, ఈవిషయములో నిలయము గత 3 సంవత్సరముల నుండి తదుత్సవము జరుపుచు, రాయల కీర్తిగానము చేయుచున్నదని తెలిపిరి. అనేక సంస్థలలో మహోత్సవముతో జరుగుచున్న ఉత్సవమును ప్రశంసించుచు, ఒకసారి మేళ్ళాని బెజవాడ వారి వలె ... చేసి ... చుటకన్న, భక్తి శ్రద్ధలతో నిరాడంబరముగనైన తదుత్సవమును జరుపుకొనుట శ్రేయస్కరమని సూచించిరి. ... సమ ... లలో ప్రకాశరావుగారి ... వహించి ... కొమ్మవరపు సుబ్బారావుగారు ప్రతిపాదనము బలపరచిరి.

అధ్యక్షుల వారు ప్రారంభోపన్యాసము నందు నాటి దినము యొక్క ప్రాముఖ్యమును నిరూపించుచు మాటాడిరి.

పిమ్మట ప్రధమోపన్యాసకులు ఆర్. సుబ్బారావు గారు మాటాడిరి. సుబ్బారావుగారు ముఫీదుల్ నాం హైస్కూలునకు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావుగారు సుమారు గంటకాలము మిగుల మనోహరముగా నుపన్యసించిరి, శ్రీకృష్ణ రాయల వంశవర్ణనము అతని రూపురేఖా విలాసములు గుణసంపద, విహారము భాషాపోష కత్వము రాజ్యపరిపాలనా చాతుర్యము, ప్రజాభిమానము దాక్షిణ్య మున్నగు విషయములను సూచించుచు నైదుష్యయుతముగ చర్చ గావించిరి, వీరపూజ యొక్క అవసరములను. లాభములను చెర్లొని ... మొదలగు మహాపండితుల అభిప్రాయముల ప్రకారము. రాయల కీర్తి గానము ఆంధ్రుల కెట్లావశ్యకమో నిరూపించిరి. రాయల కాలము నందలి రాజ్యపరిపాలనా విధానము, పన్నులు, సైన్యములు మున్నగు పలువిషయములను చర్చించి ఆధునిక రాజ్యాంగసూత్రములతో సమన్వయము చేసిరి. శ్రీసుబ్బారావుగారి ప్రేస్ఫుటమైన యుపన్యాసధోరణి ప్రతిభాయుతమగు తర్కపద్ధతి, విషయ గ్రహణమునకు చక్కగ తోడుపడుచుండెను. రాయలవారిని పాశ్చాత్య నృపపుంగవులగు అగస్టస్ మొదలగువారితో సరిపోల్చి రాయలగొప్పతనమును జాటుచు శ్రీసుబ్బారావుగారు తమ మహోపన్యాసమును ముగించిరి.

పిదప విద్వాన్ విశ్వనాథ శాస్త్రిగారు ఆముక్తమాల్యదను గూర్చి ముచ్చటించిరి. ఆయుద్గ్రంథములోని ప్రధానకథ ఉపకథలు ... చర్చ మున్నగువానిని వివరించుచు కవితాసౌరస్యమును గూడ వినోదపరచిరి.

తదుపరి కోటమర్తి నాగేశ్వర శర్మగారు రాయవారిని గూర్చిన ప్రబోధకరములగు స్వరచిత పద్యములను పఠించిరి.

అనంతరము శిరోమణి పట్టభద్రులగు సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు ఆముక్తమాల్యదలోని ఒకటిరెండు పద్యములను జదివి అందలి చమత్కారమును జూపిరి. తాము రచించిన పద్యములను జదివిరాయకీర్తి గానము చేసిరి.

అధ్యక్షులవారు సభనుముగించుచు రాయలవారు ఆంధ్రుడా, కర్నాటకుడాయను విషయమును గూర్చిన సందేహాస్పద విషయములను జర్చించిరి. పిమ్మట రెండు సూచనలను గావించిరి. ఒకటి ఇట్టిచరిత్రాత్మక దినోత్సవము జరుప నిచ్చటనుండి ... మంది ప్రముఖులాదిగాగల జనము హంపికి యాత్రగా వెళ్లుట. రెండవదిచ్చట "కృష్ణరాయపరిషత్తు" నేర్పరచి వాఙ్మయాభివృద్ధికి కడంగుట ఈరెండు సముచిత విషయముల నాలోచించుట ఆంధ్రుల కర్తవ్యము. ప్రకాశరావుగారు కార్యసాధన ప్రయత్నములు గావించినచో కొంత ఫలప్రదము గాగలదు.

నిలయపు కార్యదర్శి అధ్యక్షులకును, వక్తలకును వందనములు సమర్పించెను. అధ్యక్షులు వక్తలు పుష్పమాలాలంకృతులు గావింప బడిరి. సభాసదులు తాంబూలములతో సత్కరింప బడిరి. సభ రాత్రి ... గంటలకు జయప్రదముగా ముగిసినది.

భారత దేశమును కాపాడుకొనుటెట్లు

తమ ప్రభుత్వమును భారతదేశములో సర్వదా సాగించుకొనుట బ్రిటిషువారి యభిప్రాయము

"హిందూదేశమును కాపాడుకొనుటెట్లు" అను అంశము గూర్చి చర్చిల్ గారు తమ ప్రచార మారంభించిరి దీనిని గూర్చి మాంచెస్టరులో నుపన్యసించుచు వారిట్లు చెప్పిరి —

"హిందూదేశపు సమస్య చాల ముఖ్యమైనది అది సామాన్యమైన రాజకీయ సమస్య కాదు బ్రిటిషు సామ్రాజ్యముయొక్క జీవితమే దానిమీద ఆధారపడియున్నది అట్టిచో మనము దేనికిని వెనుక నిర్భయముగ నమ్మినదానిని స్పష్టపరచవలసి యుండును. గాంధిగారిని విడిచిపెట్టగానే, అప్పుడే ఆయన ప్రభుత్వమును మరల సవాలు చేయుచున్నాడు. భారతదేశములో తమ ప్రభుత్వమును అనంతకాలము సాగించుకొనుట బ్రిటిషువారి యభిప్రాయమను సంగతిని మనము స్పష్టముగా చెప్పవలెను"

శ్రీకృష్ణ దేవరాయలు

(కోటమర్తి నాగేశ్వర శర్మగారు)

సీ॥ కవిరాజ సమితితో • గలసి మాట్లాడెడు
సమయంబునందుర • వజ్రదృష్టి
సమదశాత్రవకోటి • సమయింపదలచు వేళ
కాలంబునందయ • కాలదృష్టి
మగటిమిచ్చెడ నాడి • పగవాడెనేరక
కార్తిదన్నను కరు • ణార్ద్రదృష్టి
యాచకావలికోర్కె • లందించునప్పుడు
సంతసంబున సుమ • సన్నదృష్టి
బలిమిపంజాలెడు నీలస • ప్రతిభ నేడు
మాసెనే? లేదు, లేదదె • మానసమున
తొండ లించుచున్నది • సన్నుతిముడ
రాజచంద్రమ! శ్రీకృష్ణ రాయవర్య॥

సీ॥ అలకోత్పలకోటిని • వాహనంబునదోలి
నిజపక్రమ ... చూపె • నెగడునాడు
కవిసింహముల ప్రేమ • గడుభక్తి పెద్దన
పాదంబు చేసీత • బట్టినాడు
ధూర్జటికృత కావ్య • దుగ్ధాబ్ధిమథియించి
స్వాదసామృతసిద్ధి • దనినినాడు
అష్టదిగ్గజము ల • కానందమును బొందు
విష్ణుచిత్తీయము • న్వ్రాయుచున్నాడు
నోచనైతిని మీవంటి • సుందభాగ్య
మంచు, తద్వైభవంబు చి • త్రించుకొనుచు
తలచినంతనె నామేను • జలదరించె
చిన్నమాంబా మనో ... • శ్రీవిహార

సీ॥ మదమత్తరిపుక్షత్ర • మండలంబును వాజి
దూరాశ్వారబ ... • ధుండవగుట
పరమతివ్యామోహ • బద్ధ లండలు కాత్మ
మతధర్మబోధనా • మహిమ ... ంట
కవివరేణ్యుల లస • ద్గ్రంథ సారస్యంబు
... రసికుడగుట
దండిపండిత గ్రంథ • మండనంబున నొప్పు
గ్రంథాళి రచియింపగలిగియుంట
శూరుండవు నీవు సన్మతా • ధారుడవును
రసికవర్యుండవు నవి • రాజవీర!
సాధుసజ్జన సంసేవ్య • సచ్చరిత
ఆర్యనుత గేయ యో శ్రీమ • దాంధ్రభోజ!

ఉ॥ రాజ సరేంద్రుడాదిగ ద
రాతల మేలిన వార లెందరో
రాజులు లేరె, నీకుసరి • రాదగు
వారలు లెక్కకొక్కరే
రే? ... సమ్యులై కవి • రేణ్యుల
నందఱ గౌరవించి రా
రాజకవీంద్రులైరో? యది • రా
శ్రుత పుణ్యుడ వీవు భూపతీ.

గీ॥ ఆంధ్రకావ్యము లంచుమా • యాంధ్రులెల్ల
గర్వపడునట్టి యుద్గ్రంథ • కరణము ...
కారకుడ వీవు, విస్మృతి గాంచు రోజు
లెపుడు గుర్తులు శ్రీకృష్ణ • దేవరాయ

వర్కింగు కమిటి సూచనలు

నాలుగు షరతు లంగీకరించిన రాయబారము జరుపబడును

విదేశవస్త్రములను, మత్తుపదార్థములను బహిష్కరించుట పౌరుల సాధారణహక్కు. విదేశవస్త్ర బహిష్కరణము ప్రజలు వానిపై పన్నుల విధించి దిగుమతి కాకుండ జేయునట్టి శక్తి కలుగువరకు జరుగుచునే యుండును.

కాంగ్రెసు కార్యనిర్వాహకసభ ఫిబ్రవరినెల రెండవ వారమున బొంబాయి నగరములో జరుగును.

జనవరి ౨౬ తేది విడుదలచేయబడిన భారత కాంగ్రెసు కార్య సంఘ సభ్యులందరును అలహాబాదులో కూడి బ్రిటిష ప్రధానమంత్రియగు రామ్సె మెక్డొనాల్డుగారి ప్రకటనపై తమ [illegible] అభిప్రాయములు తెలిపిరి. శాస్త్రి, సప్రూ, జయకరుగార్లు కలియువరకు యెట్టి అభిప్రాయము పైనను నిర్ధారణ చేయబడదు. ప్రధానామాత్యుని యుపన్యాసము వలన భారతదేశమున తగు వాతావరణ మేర్పడినదని నాయకులు నమ్ముటలేదు. ఆర్డినెన్సులన్ని రద్దగుట రాజకీయ నిర్బంధితులందరిని విడుచుట మున్నగు నిదర్శనము లేమైన అగపడునేమో యని తలచుచున్నారు. అట్లు జరుగువో రాయబారములు జరుపుటకు వీలుండునని అనుకొనుచున్నారు. కాంగ్రెసు వారికి విదేశ వస్తువులబహిష్కరించుటకును, ఉప్పుతయారు చేసికొనుటకును, స్వాతంత్ర్య ముండుననె ననుకొనుచున్నారు. కాంగ్రెసు వర్గమునందు చాలమంది శాంతికొరకె మిక్కిలి అభిలషించుచున్నారని ప్రత్యేకవ్యక్తుల ప్రసంగముల వలన తెలియుచున్నది. ,,యుద్ధమే మా కర్తవ్యము, శాంతియే మా విజయము'' అని యొక మహాకవి వాక్యములు సరోజనిదేవిగారు తమ ప్రసంగమునం దుదహరించిరి.

ఫిబ్రవరి ౧ తేది ఆదివారము [illegible] నాయకుల సభ జరిగెను. ఇందు రెండు తీర్మానములు ఆమోదింపబడెను ఇందు జరిగిన చర్చలను బట్టిచూడ కాంగ్రెసువారు రాయబారము జరుపుటకు సిద్ధముగ నున్నారని తేలుచున్నది. కాని వారు రాజకీయ ఖైదీలనందరిని విడుచుటకును, శాంతియుతముగ పికెటింగు చలుపుటకును రాయబారము జరుగుకాలమున అధికారశాసనము [illegible] రాదనియు నిర్బంధ విధానమును విరమించవలయుననియు నాలుగు షరతులను సూచించిరి. బొంబాయిలో జరుగు వర్కింగు కమిటీ వ్యతిరేకమా సూచించిన సప్పు సత్యాగ్రహోద్యమము నడుపవలయునని ఈ కమిటీ యందు ఆమోదింపబడెను.

తీర్మానము

(1) కాంగ్రెసు కార్యనిర్వాహక సభవారు శాస్త్రి సప్రూ జయకరుగార్ల అభిప్రాయానుసారము జనవరి 21 న [illegible] చేయబడిన తీర్మానము లు ప్రకటించలేదు. ఇందువలన సత్యాగ్రహోద్యమము విరమింపబడెనని వెలుపల [illegible] [illegible]. దీనికి వ్యతిరేకముగ తీర్మానించునంతవరకు ఈ యుద్యమము సాగుచునే యుండునని ఈ సభవారు సూచించుచున్నారు.

(2) విదేశవస్త్ర బహిష్కరణము సాగుచు యున్నది [illegible] మత్తుపదార్థముల విక్రయము [illegible] పికెటింగు చేయుట శాసనోల్లంఘనము [illegible] కాదు. కాని అవి [illegible] సాధారణ ధర్మమే. విదేశవస్త్రము లపైన నవిదేశములు పైనను పన్నుల విధించి దేశమునకు దిగుమతి కాకుండచేయునట్టి శక్తి ప్రజలకు కలుగువరకు విదేశవస్త్ర బహిష్కరణ మవసరమేయున్నది. ఇపుడు భారతదేశమునం దున్న విదేశవస్త్రములను విక్రయించకయే యున్నచోట కలిపి [illegible] కాంగ్రెసువారి [illegible] విదేశవస్త్ర బహిష్కరణము [illegible] [illegible] ప్రచారము చేయుచున్నారు.

రాబోవు కాంగ్రెసు

[illegible] నిర్ణయింపబడినట్లు అఖిలభారతకాంగ్రెసు మహాసభ [illegible] జరుగును. సభ జరుగు తేదీలు [illegible] కాంగ్రెసు సభ [illegible] ఆలోచించి [illegible] [illegible].

అధ్యక్షులు

[illegible] కాంగ్రెసు [illegible] [illegible] [illegible]

[illegible] దేశమునందలి ప్రస్తుత ఆందోళన పద్ధతిని [illegible] [illegible] కార్యనిర్వాహక సభ [illegible] [illegible] కాంగ్రెసు [illegible] [illegible] [illegible] అధ్యక్షులుగ [illegible] [illegible].''

గాంధీజీ అభిప్రాయము

[illegible]

సేను గుప్తగారి అభిప్రాయము

ఆర్డినెన్సుల నన్నిటిని రద్దుచేయవలెను.

రాజప్రతినిధి ప్రకటనపై విమర్శించుచు జె. ఎం. సేన్ గుప్తగారిట్లు తెలిపిరి.—

"దేశమునందు శాంతిని కలిగించి నిర్మల శాంత చిత్తములతో ప్రధానమంత్రి ప్రకటనను గూర్చి ఆలోచింప గోరెదను'' అని రాజప్రతినిధి ప్రకటించెనుగాని రాజకీయ ఖైదీలను కొద్దిమందిని మాత్రమే వదలుటలో పట్టుదలను చూపుచునే యున్నాడు. రాజప్రతినిధి ప్రకటనయును నాయకుల విడుదలయును ఏరోజున జరిగెనో ఆనాడు కలకత్తా పోలీసు ప్రవీణులొనరించిన పనులవలన పరిస్థితులు మరింత విషమించినవి. సుభాష చంద్రబోసు గారి వంటి నాయకులు చాలమంది యింకను చెరసాలలలోనే యుండుటచే నిట్టి ముఖ్య విషయమును గూర్చి భారత కాంగ్రెసు కార్య సంఘము వారు సిద్ధారణగా తమ అభిప్రాయమును తెలుపుట కవకాశములేకుండ పోవుచున్నది. "ఇప్పుడు చేయబడిన సూచనలు ప్రజలకు సంతృప్తికరములుగా నుండునా? ఉండవా? ఉండవని మీకు తోచినప్పుడును వాటి నటుల సవరించుటకు మీకిష్టము లేనప్పుడును మనుష్యులను మీరు విడుదలచేయనే గూడదు. అవి సంతృప్తికరములుగా నుండునని మాకు తోచిన యెడలను అటుల వాటిని సవరించుటకు మీకిష్ట ముండిన యెడలను ఆర్డినెన్సుల నన్నిటిని రద్దు చేయుడు. అందరిని విడుదల చేయుడు. అన్నిపక్షముల రాజకీయ వేత్తలను గూర్చియు మీ అవస్థలను మార్చుకొనుటకు సమాధానము [illegible]. కలిగింప దలచినపుడును రాజకీయ ఖైదీల విడుదల దలచినపుడును దౌర్జన్యములను చేసినవారు చేయనివారు అనుభేదమునే మీరు పాటింప గూడదు. ఇటుల అహింసా నిరతులు కానివారును అహింసా నిరతులగు వారు నగు రాజకీయ ఖైదీలనందరిని విడుదలజేసిననేగాని శాంతియుతముగా నాలోచించుటకు వీలులేదు. ఇప్పుడు చేయబడిన కేసుల నన్నింటిని రద్దుచేయవలెను. విచారణలో నున్నవారి నందరిని గూడ విడుదలచేయవలెను. విచారణలేకుండ చెరసాలలో నుంచుట కధికారము నిచ్చునట్టి ఆర్డినెన్సుల నన్నిటిని వెంటనే రద్దుపరచవలెను'' అని సేనుగుప్తగారు రాజప్రతినిధినిగూర్చి నుడివిరి

[illegible] కార్యనిర్వాహక సభాసభ్యులలో భేదాభిప్రాయములు కలుగ లేదు. [illegible] సంధి జరిగెనని ప్రకటించునంత వరకు ప్రస్తుత ఉద్యమము [illegible] వీలు లేదు. జనసామాన్యములో వ్యాపించినట్టి ఈ ఉద్యమము [illegible] గూర్చి సృష్టి [illegible] నిర్బంధ విధానము [illegible] [illegible] [illegible] విరమించుట [illegible] మాత్రము పలుకుబడి [illegible]. [illegible] స్త్రీ పురుషులందరు [illegible] [illegible] ఈ నిర్బంధవిధానము గూర్చి [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]

రాజకీయ ఖైదీల విడుదల చేయవలయును

గాంధీజి లండను నగరమునందలి "డెయిలీహెరాల్డు" పత్రికకు పంపిన తంతివార్త

గాంధీమహాత్ముడు దిగువ తంతివార్తను డెయిలీ హెరాల్డు పత్రికకు పంపెను దానిని ప్రాముఖ్యమైన స్థలమున ప్రకటించి ప్రధాన వ్యాసము గూడ వ్రాసెను:—

రౌండు టేబిలు కాన్ఫరెన్సు ముగియ నున్నపుడు ప్రధానమంత్రి చేసిన ప్రకటనమును చదివినంత మాత్రమున నే అది అసమగ్రమని స్పష్టమగుచున్నది. కాని నేనును కాంగ్రెసు నాయకులందరు కూడ నిర్మల మనస్కులముగానే యున్నాము. శాస్త్రి, సప్రూ జయకరుగార్లు కోరినట్లుగ మా అభిప్రాయమును ప్రకటించుట మానివేసితిమి. భారత దేశీయులు దేనిని బడయుటకు హక్కు కలిగి యున్నారో దేనిని బడయ గోరుచున్నారో అట్టి స్వాతంత్ర్యమును భారతదేశమునకు చేకూర్పగల గౌరవప్రదమగు సంధికొరకు నే [illegible] ఆతురతతో నపేక్షించుచున్నాను. శాంతముగా చర్చించుట కవసరమగు పరిస్థితులను కలిగించుటకు గూడ చెరసాలలో నున్న కాంగ్రెసువారిని వదలుటయును, కఠిన శాసనములను విరమించుటయును, వశపరచుకొనబడిన సొత్తుల నన్నిటిని మరల నిచ్చివేయుటయును ముఖ్యావసరములే యగును''

స్త్రీల [illegible]

1931 జనవరి 21 వ తేదిని సుప్రసిద్ధ నారీమణులు కొందరు తమ తోడి దేశసేవకుల నిటీవల అక్రమముగా బాధించుటను గూర్చి తమ అసమ్మతిని తెలుపుటకు వెళ్లుచుండగా ఈ సోదరీమణులను నోట నుచ్చరింపదగని మాటలతో దూషించిరి. కఠినముగా కొట్టిరి. 150 మంది పురుషులకు దెబ్బలు తగిలెను,

సుభాష చంద్రబోసు గారిని కొట్టుట

స్వాతంత్ర్య దినోత్సవమును కలకత్తా నగరమున జరుపదలచినపుడు దానిని నిషేధించిరి. బలవంతముగా ప్రజలను తరిమివేసిరి. సుభాషచంద్రబోసుగారిని కొట్టిరి. తరువాత అరెస్టుచేసిరి. తరువాత శిక్ష చేసిరి. బీహారులోను మరి పెక్కుచోట్లను యిట్టిసభలు జరిగినపుడు చాలమందికి దెబ్బలు తగిలినవి. ఇప్పటికిని కాంగ్రెసు సంఘములు అక్రమ సంఘములని ప్రకటించుచునే యున్నారు ఈరీతిగా నింకను నిరంతరము కఠిన విధానమును సాగించుచునే యుండుటవలన రాజకీయనాయకులను వదలుటలో చూపిన సద్భావము గూడ నిష్ఫలమే యగుచున్నది.''

[illegible] నాయుడు

గాంధిగారు మాకుపంపిన తంతివార్తవలన భారతదేశ సమస్యను శాంతముతోను పరిష్కరించుటను గూర్చి మాకు మరల క్రొత్త [illegible] కలుగుచున్నది. దొరతనమువారిటుల నాయకులను విడుదలచేయుట సముచితమే యనుట కిది మరియొక నిదర్శనము గూడ నగుచున్నది. రౌండుటేబిలు కాన్ఫరెన్సు విధానముపైని రాయబారములు జరుపుట కేర్పడిన అవకాశమును కాంగ్రెసు [illegible] [illegible] [illegible] నిరసింపరని మును దానినిగూర్చి బాగుగా నాలోచింపెదరనియును గూడ [illegible] [illegible] [illegible] కలుగుచున్నది. [illegible] [illegible] [illegible] వారును వివేకముతోను, ధైర్యముతోను, [illegible] తోను. ఓరిమితోను, సద్భావముతోను, [illegible] [illegible] తోను, [illegible] [illegible] [illegible]

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి బ్రిక్‌స్టాంపు మేకరు & స్టార్ పేపర్ గౌలిగూడ

2 నాం కార్తికేంగా వర్మ రెసిడెన్సీబజారు

టి. ధర్మయ్యాచార్యులుగారు భువనగిరి నల్లగొం

REG No N 45 REG. NM.o. 2158

గోలకొండపత్రిక

తూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ ,,	౩-౮-౦
విడి పత్రిక	౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golakonda Power Press Hyderabad, Editor K. Balkrishna Reddy